

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

మంగళవారం 09 డిసెంబర్ 2025 పేజీలు 8

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే సహించేది లేదు

## నిబంధనలకు లోబడి ప్రచారం చేసుకోవాలి :జిల్లా ఎస్పి నరసింహ



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్ :** ఓటర్ల ను ప్రలోబాలకు గురి చేస్తే సహించేది లేదని జిల్లా ఎస్పీ కె నరసింహ హెచ్చరించారు. ౦౦డవ విడతలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరగనున్న పెనపహెడ్ మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికల గ్రామాలలో సర్పంచి, వార్డు అభ్యర్థులుగా కరారైన అభ్యర్థులకు మండల కేంద్రంలో ని రైతు వేదిక లో ఎన్నికల నియమావళి పట్ల, వ్యయం, ప్రచారము, సమయపాలన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ నియంత్రణ కలిగి ఉండాలని, నిబంధనల మేరకు ప్రచారం నిర్వహించుకావాలన్నారు. పరిమితికి మించి ఖర్చులు పెట్టవద్దని ప్రతి దానిని ఎన్నికల పరిశీలకులు గమనిస్తూ ఉంటారని సూచించిన నిబంధనల ప్రకారం ఖర్చులు పెట్టుకోవాలని కోరారు. ఓటర్లను ప్రలోబాలకు గురి చేయొద్దు మద్యం, డబ్బు, ఉచితాలు, బహుమతులు లాంటి వాటిపై పోలీస్ నిఘా ఉన్నదన్నారు. సమయపాలన ముఖ్యమని సూచిం చారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనన్నారు. ఎన్నికల బరిలో అంతా సొంత ఊరు వారే ఉంటారు కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని ప్రచార సమయంలో, ఒకరికొకరు ఎదురుపడే సమయంలో గొడవలు పెట్టుకోవద్దు, భవిష్యత్తులో సమస్యలు తెచ్చుకోవద్దని సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ ఏజెంట్లుగా పనిచేసేవారు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించకుండా ఉండాలని అన్నారు. ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి 200 మీటర్ల పరిధి ఆంక్షలు అమలులో ఉంటాయని ఆంక్షలకు తగినట్లుగా నడుచుకోవాలని అన్నారు. ఫలితాలు అనంతరం విజ యోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని సూచించారు. బాణాసంచా పేల్చడం, డిజె లు ఉపయోగించడం నిషిద్ధమని హెచ్చరించారు, సమస్యలు సృష్టించే వారిని ముంద`స్తుగా బైండోవర్ చేసామని బైండోవర్ అనేది కేసు కాదు అది వ్యక్తిగత సత్ప్రవర్తన కోసం స్వతహాగా ఇచ్చే హామీ పత్రం, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించే వారిని ఐదు లక్షల వరకు జప్తు చేస్తామని హెచ్చరించారు, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగిస్తూ సమస్యలు సృష్టిస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి రౌడీషీట్స్ నమో చేస్తామని పిడి యాక్ట్ సైతం పెట్టి జైలుకు పంపుతామని హెచ్చరించారు. బరిలో ఉన్న అభ్యర్థులు నిబంధనలు అతిక్ర మించి ప్రవర్తిస్తే కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతాం అని కోర్టులో కేసులు నిరూపిస్తే ఎన్నికల అభ్యర్థిత్వాన్ని, ఎన్నికను కోల్పోతారని అన్నారు. ఈ కార్యక్ర మంలో డిఎస్పీ ప్రసన్నకుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, తహసిల్దార్ లాలు నాయక్ , ఎంపీడీవో జానయ్య, ఎస్సై గోపికృష్ణ, మండలాధికారులు, ఎన్నికల విధుల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలతో ప్రారంభమైన

# ప్రచార రథం



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిరంతరం అభివృద్ధి చెందుతూ, మరిన్ని సేవా కార్యక్రమాలను అమలు పరుస్తున్నది. ఈ అభివృద్ధి ప్రయాణంలో భాగంగా దేవస్థానంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో దేవస్థానానికి చెందిన ప్రచార రథంను సోమవారం రోజు ప్రత్యేక పూజలతో ప్రారంభించడమైనది. రథానికి అవసరమైన మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు పూర్తిచేసిన అనంతరం, దీనిని భక్తుల సేవకు అందుబాటులోకి తీసుకురావడమైనది. ఈ ప్రచార రథం సమగ్రంగా పునర్నిర్మాణం చేసి, సదుపాయాలతో సిద్ధం చేయబడింది. రాబోయే రోజుల్లో ఈ రథం వివిధ జిల్లాలు, మండలాలు, ప్రాంతాలు, పట్టణాలు, గ్రామాలను సందర్శించనుంది. ఈ ప్రచార రథం ద్వారా ఈ దేవాలయ చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యం (మిగతా వార్త 2వ పేజీలో)

## 250 నేత్రదానాల ద్వారా 500 కార్నియా కంటి పొరల సేకరణ

### ట్రస్ట్ చైర్మన్ లయన్ డా.కేవీ ప్రసాద్



**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** ప్రతీ నేత్రదానం వెనుక ఎంతో విషాదం ఉంటుందని.ఒక మరణం,ఎంతో మంది కుటుంబ సభ్యులకు తీవ్ర మనోవేదన కలిగిస్తుంది.తీవ్ర దుఃఖ సమయంలో,తమ కుటుంబ సభ్యులు,మరికొందరిలో బతికే ఉంటారు అనే ఆలోచనతో ముందుకు వచ్చి నేత్రదానలు చేస్తున్నారని ట్రస్ట్ చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ వారిచే ఆగస్టు,24 లో నలుగురి నుండి నేత్రదానాల సేకరన ప్రారంభించి, 250 నేత్రదానాలు సేకరించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నలగొండ వారి సహకారం మరువలేనిది అన్నారు. సమాజంలోని ప్రముఖులు నేత్రదానాలు చేయిండం ద్వారా మరెంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని,అలానే ప్రతీ మరణం,ఇద్దరు నుండి నలుగురు కార్నియల్ అంధులకు కంటిచూపును ప్రసాదించే మహోన్నతమైన అవకాశం కలుగుతున్నదని,250 నేత్రదానాల ద్వారా 500 మంది కార్నియల్ అంధులకు కంటిచూపును అందించగలిగామని (మిగతా వార్త 2వ పేజీలో)

# సర్పంచ్‌లను గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత నాది

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు,మేజర్ న్యూస్:స్థానిక సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ లను గెలిపించే బాధ్యత మీదనీ, అభివృద్ధి చేసే బాధ్యత నాదనీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని సింగారం, ఊకొండి, పులిపలుపుల, కొరటికల్ గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయా గ్రామాల ముఖ్య నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల గుర్తులై ఓటేసి గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులను కోరారు. మొదట సింగారం గ్రామానికి చేరుకుని గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను త్వరలోనే అభివృద్ధి చేస్తామని గ్రామంలోని ప్రధాన రోడ్డు వెడల్పు నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం ఊకొండి గ్రామానికి చేరుకొని గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు కూడా గత ప్రభుత్వాలు ఇవ్వలేకపోయామని ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు.గతంలో రేషన్ బియ్యం తినలేక అమ్ముకునే వారిని ఇప్పుడు ప్రతి ఒక్కరూ రేషన్ ద్వారా ఇచ్చే సన్నబియ్యాన్ని వండుకొని తింటున్నారని గుర్తు చేశారు.పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్యా వాలంటీర్లకు సొంతంగా 40,000 రూపాయలు ప్రతినెల అందిస్తున్నానన్నారు. పులిపలుపుల గ్రామా నికి నాకు ఆత్మీయ అనుబంధం ఎక్కువని, పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్య వాలంటీర్లకు ప్రతినెల 40 వేల రూపాయల వేతనం సొంతంగా ఇస్తున్నానని ఈ గ్రామంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడిని నిర్మించి ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా చేస్తానన్నారు. .కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందడం తో పాటు పులిపలుపుల గ్రామస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి వచ్చాయన్నారు. గ్రామాలలో కరెంటు సమస్యలు ఉండకుండా అదనంగా 24 సబ్ స్టేషన్ లను మంజూరు చేయించానన్నారు. కొరటికల్గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో జాబితా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తను బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు కుంభం అండాలు, మాధగోని రేణుక రుషికేశ్ గౌడ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, అద్దంకి రామలింగయ్య మండల నాయకులు మందుల బీరప్ప, మాధగోని దేవలోకం, నడింపల్లి యాదగిరి, మేడి యాదగిరి,పోగుల ప్రకాష్,సోమగోని రమేష్,జిల్లా వెంకటేష్, ఉప్పునూతల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పౌరులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి

## -యువతలో క్రమశిక్షణ, సమన్వయం అవసరం
## -పౌరులు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రత కల్పించడమే పోలీసు లక్ష్యం: ఎస్పీ కె. నరసింహ



**మునగాల,మేజర్ న్యూస్:**
మునగాల మండలం పరిధిలోని కలకోవ గ్రామంలో ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పాల్గొని ఎన్నికల నియమావళి పట్ల, పౌరుల సత్ప్రవర్తన పట్ల అవగాహన కల్పించారు. ముందుగా కలకోవ గ్రామంలో మునగాల సర్కిల్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పోలీస్ ఫ్లాగ్ మార్చ్, పోలీస్ కవాతు నిర్వహించి పౌరుల భద్రతకు, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మేము ఉన్నామని ధైర్యం కల్పించారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమానంతరం ఎన్నికల నియమావళి పట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా చైతన్య సమావేశం నందు ఎస్పీ మాట్లాడారు. ప్రతి గ్రామం శాంతియుత కోవెలగా వెలగాలని ఎన్నికల సమయంలో సామరస్యంగా ఉండాలని ఎక్కడ కూడా గొడవలు, తగాదాలకు వెళ్లకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని కోరారు. గ్రామాలలో పౌరులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని సూచించారు. యువత క్రమశిక్షణ, సమన్వయం, పట్టుదల కలిగి ఉండాలని కోరారు. ఎన్నికల సమయంలో వర్గ పోరు, తగాదాలు, గొడవలు పెట్టుకుని పోలీస్ కేసులు నమోదైతే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి పోలీస్ స్టేషన్కు పిలవడం లాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులను ముందస్తుగా బైండోవర్ చేసామని బైండోవర్ అనేది కేసు కాదు సత్ప్రవర్తన కోసం స్వయంగా రాసి ఇచ్చే హామీ పత్రమని తెలిపారు. ఎన్నికల రోజు ఓటర్లు అంతా అక్రమ పద్ధతిలో వరుసలో నిలబడి వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు, పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు ఉంటాయని అన్నారు, పోలింగ్ రోజున ఏజెంట్లా వ్యవహరించేవారు అపోహలు, అసత్యాలు ప్రచారం చేయవద్దని కోరారు. ప్రశాంత గ్రామంగా పోలీసు రికార్డులో నమోదు కావాలని గ్రామ ప్రజలంతా సోదరా భావంతో నుండి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అపోహలు, అసత్యాలను నమ్మవద్దు అని కోరారు. సూర్యాపేట జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని కలకోవ గ్రామం నుండి ప్రారంభించి జిల్లా వ్యాప్తంగా 350 కి పైగా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గ్రామం నుండి ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావాలని దీనికోసం భవిష్యత్తులో కళకోవ గ్రామంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. పట్టుదలగలిగిన క్రమశిక్షణగల యువతను గ్రామం నుండి తయారు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్, నదిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్, మోతే ఎస్ఐ అజయ్ కుమార్, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 250 నేత్రదానాల ద్వారా 500 కార్నియా కంటి పొరల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఐ డొనేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ పుల్లారావు తెలిపారు.మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించాలని,ఒకవేళ పార్ధీవదేహం ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు.మన దేశంలో 15 లక్షల మంది కార్నియల్ అంధులు ఉన్నారని,వీరికి కంటి చూపు రావాలంటే నేత్రదానం ద్వారా మాత్రమే అవకాశం వుంటుందని, అందరి సహకారంతో,ఎంతో శ్రమతో ఈ ఐ డొనేషన్ సెంటర్ ఏర్పాటు చేయటం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్ డా.హరనాథ్ కడిమి తెలిపారు.సోషల్ మీడియా ఇంపాక్ట్ లీడర్ ఏచూరి శైలజ నేత్రదాతల కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డా. ప్రనూష,డా.నితీషా,సోషల్ కోఆర్డినేటర్లు కోట సరిత,కక్కిరేణి శ్రీనివాస్,కౌన్సిలర్ చంద్రశేఖర్ చిరునోముల,ట్రస్ట్ కార్యదర్శి లింగయ్య,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డా. ప్రవీణ్,టెక్నీషియన్ బచ్చులకూర జానీ,రైస్ క్లబ్ ఆఫ్ నల్గొండ కార్యదర్శి అశోక్ ఎర్రమాద తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలతో ప్రారంభమైనప్రచార రథం

(మొదటి పేజీ తరువాయి)

వివరములు ,దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భక్తుల కోసం అందుబాటులో ఉన్న సేవలు, కార్యక్రమాలు మరియు సౌకర్యాలు, రాబోయే ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవస్థాన వేదికలు వంటి ప్రచారము గావించబడును. ఈ ప్రచార రథం భగవంతుని మహిమను, ఆలయ వైభవాన్ని ప్రజలకు చేరవేయడంలో, భక్తి పరంపరను మరింతగా బలపరచడంలో కీలకపాత్ర పోషించనుందని కార్యనిర్వహణాధికారి పేర్కొనారు

# కృష్ణాపురం గ్రామంలో ఘర్షణ.. 22 మందిపై బైండోవర్




చింతలపాలెం మేజర్ న్యూస్:స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న సమయంలో కృష్ణాపురం గ్రామంలో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణ కేసులో మొత్తం 22 మంది బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించినట్లు పోలీసులు గుర్తించారు. ఎన్నికల ఉద్రిక్తతల కారణంగా గ్రామంలో రెండు వేర్వేరు వర్గాల మధ్య తలెత్తిన విభేదాలు ఘర్షణలకు దారితీయడంతో చింతలపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.పరిస్థితిని అదుపులోకి తెచ్చి, ముందస్తు జాగ్రత్త చర్యలుగా భవిష్యత్తులో ఏవైనా అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు, రెండు వర్గాల నుండి 11 మంది చొప్పున మొత్తం 22 మందిని హుజూర్నగర్ ఆర్డిఓ ఎదుట సత్ప్రవర్తన బైండోవర్ చేయించారు.ఎన్నికలు ముగిసేంతవరకు శాంతియుతంగా వ్యవహరించాలని, నిర్దిష్ట ఆంక్షలను పాటించాలని ఆర్డిఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతల చర్యల్లో భాగంగా ఇదే వ్యక్తులను మండల తహసీల్దార్ సమక్షంలో కూడా మరోసారి బైండోవర్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు, జరిమానాలు అంగీకరిస్తామని వారు లిఖితపూర్వకంగా ఇచ్చిన అఫిడవిట్లపై సంతకాలు చేశారు.ఈ 22 మందికి గతంలో కూడా బైండోవర్ కేసులు ఉన్న నేపథ్యంలో, శుక్రవారం నామినేషన్ల సమయంలో మళ్లీ నిబంధనలు ఉల్లంఘించినట్లు పోలీసులు నిర్ధారించారు. దీంతో, ప్రతి ఒక్కరిపైనా గత బైండోవర్ ఒప్పందం ప్రకారం రూ. 2,00,000/- చొప్పున జరిమానా విధించాలంటూ చింతలపాలెం సబ్ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి తహసీల్దార్కు నివేదిక సమర్పించారు.ఈ సందర్భంగా %ూ×% సందీప్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలి. ఎవరైనా గొడవలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.

# మున్సిపల్ సిబ్బందికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు



**హాలియా, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, హాలియా మున్సిపాలిటీ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ లో, హాలియా మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది అందరికీ మొబైల్ ఎఐ ఎక్స్రే స్క్రీనింగ్,సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎక్స్రే పరీక్షలు, టీబీ స్క్రీనింగ్, రక్తపోటు , షుగర్ (డయాబెటిస్)తో పాటు ఇతర అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించగా, పరీక్షల్లో ఏవైనావ్యాధులు నిర్ధారణఅయిన వారికి తక్షణమే అవసరమైన మందులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గారెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం పరిరక్షించడమే మున్సిపాలిటీ యొక్క ప్రధాన బాధ్యత అని, సిబ్బంది ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఇటువంటి ఆరోగ్య పరీక్షా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ వి. రామకృష్ణ, సిహెచ్ఓ తావునాయక్, సూపర్వైజర్ పి. వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్. పీ భారతి, హెల్త్ అసిస్టెంట్లు బి. సైదులు, బి. దయాసాగర్, బి. లక్పతి, టిబి విభాగానికి చెందిన జీవన్, వెంకట్ రెడ్డి, వెంకన్న,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్,ఏఎన్ఎం.శ్రీలక్ష్మి,ఆశాకార్యకర్తలు నిర్వహించారు.

# ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి..నిస్వార్థంగా సేవ చేస్తా



**ఆత్మకూరు(ఎం) మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రాఘవపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ నహీం సోమవారం గ్రామంలోని కలిసి ఓటరును అభ్యర్థించి అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదనైనా నన్ను రాఘవపురం గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్క ఓటర్లు గ్రామంలో సిపిఐ పార్టీ నాయకుడిగా చేసిన సేవకులను గుర్తించి నామీద అభిమానంతో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు సుదగాని శంకరయ్య గౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ ఎండి మునీర్ ఎండి షబ్బీర్ నరసయ్య ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌గా పబ్బతి రెడ్డి సంతోష్ రెడ్డి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి దశలో జరుగు నార్కట్పల్లి మండలంలోని 29గ్రామాల సర్పంచ్ ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన పబ్బతి రెడ్డి సంతోష్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు గ్రామ అభివృద్ధికై, బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ బత్తుల అనంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి ఉప సర్పంచ్ పబ్బతి రెడ్డి సంతోష్ రెడ్డి నీ మనస్ఫూర్తితో గ్రామస్తులు అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్లకు, గ్రామస్తులకు పెద్దలకు, ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ పంచాయతీఅభివృద్ధిపంచాయతీ పదంలో నడిపిస్తామని.. గ్రామస్తులకు వారు హామీ ఇచ్చారు.ం

# వామపక్ష అభ్యర్థులను గెలిపించండి



నేరేడుచర్ల,మేజర్ న్యూస్ఃనేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లో సిపిఐ -సిపిఎం పార్టీల తరపున సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు.సోమవారం ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పొత్తు ఉన్న లేకపోయినా అధికారం ఉన్నా లేకపోయినా, ఏ పార్టీ వారు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,పట్టణ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షుడు చిలకరాజు శ్రీను, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్ :**డిసెంబర్ 14 నుండి నిర్వహించబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈశిక్షణకార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషగిరి శర్మ పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండి ఎన్నికలను ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించడానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహించామని శిక్షణను రిటర్నింగ్ అధికారులు అధికారులు సద్వినియోగం చేసుకొని ఎన్నికల నియమావళి పై ఆదర్శ ప్రవర్తన నియమావళి పోటీ చేసే అభ్యర్థుల యొక్క లెక్కలు వారి ప్రచార కార్యక్రమాలపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని, బ్యాలెట్ బాక్స్ లను ఎలా సీల్ చేయాలి, వాటిని ఎన్నికల్లో ఎలా ఉపయోగించాలో ప్రత్యక్షంగా బాక్సులను ఉపయోగించి శిక్షణ ఇచ్చామని, ఎన్నికలకు సంబంధించిన ఫారం 25 లను పూరించడం, వాటి ద్వారా ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేటట్లు చూడాలని, రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ సంబంధించిన ఫామ్ 26 27 28 తో పాటుగా గెలిచిన



అభ్యర్థులకు ఎలక్షన్ ధ్రువీకరణ పత్రం ఫామ్ 29 లను అందజేయాల్సిన బాధ్యత ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య, సైదిరెడ్డి ఎంపీఓ రమేష్ మండల పరిషత్ సూపరిండెంట్ కరుణాకర్ సిబ్బంది ఫెరోజ్, వలంపట్ల పోశయ్య పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.. నిస్వార్ధంగా సేవ చేస్తా



**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామ సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాసంపల్లి తిరుమలేష్ సోమవారం గ్రామంలోని ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించి అనంతరం మాట్లాడుతూఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామని అభివృద్ధి చేస్తానని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకువచ్చి గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు తుర్కపల్లి గ్రామ ఓటర్లు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్ధంగా సేవ చేస్తానని అన్నారు ప్రచార కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి శేఖర్ రెడ్డి నరసింహ లింగయ్య పల్సం స్వామి సల్ల ఐలయ్య చల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..



**నూతనకల్, మేజర్ న్యూస్:** ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి, మౌలిక వసతుల రూపకల్పనకు అహర్నిశలు కృషి చేస్తానని మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామ మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఇమ్మడి జయకుమార్ అన్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ నాయకులు తనను ఆశీర్వదించి సర్పంచ్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చొరవ తీసుకుంటానని,గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార మార్గాన్ని ఎంచుకొని కార్యసాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కొరకై వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలంతా అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మిత్రపక్షాల పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థికి బిసి సంఘం మద్దతు



**వలిగొండ, మేజర్ న్యూస్:**వలిగొండ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్సం రమేష్ గౌడ్ కు బీసీ సంఘాల నాయకుడు సాయిని యాదగిరి తమ సంఘం తరఫున మద్దతు తెలిపారు బీసీ బిడ్డగా రమేష్ గౌడ్ ను గెలిపించుకోవాలని కోరారు సర్పంచ్ అభ్యర్థి రమేష్ మాట్లాడుతూ బీసీ సంఘం మద్దతు ఇవ్వడం చాలా సంతోషమని అనంతరం బీసీ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా వలిగొండ గ్రామ ప్రజలను కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## చిన్ననాటి మిత్రులకు చేయూతనిచ్చిన పూర్వ విద్యార్థులు

**ఆలేరు, మేజర్ న్యూస్:** ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే,స్నేహితుడిని గుర్తుపెట్టుకోవడం కూడా అంతే గొప్పది ఈ మాట నిజమని నిరూపించారు చిన్ననాటి సహపాఠులు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన పంజాల సోమయ్య గౌడ్ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ వార్త తెలుసుకున్న ఆయన %ూాజ 1979-%80 బ్యాచ్ చిన్ననాటి క్లాస్ మేట్లు అందరూ ఎక్కడ ఉన్నప్పటికీ మిత్రుణ్ని గుర్తుంచుకున్నారు. అకాల మరణంతో బాధలో ఉన్న కుటుంబానికి చేయూతగా నిలవాలని నిర్ణయించిన పూర్వ విద్యార్థులు వగ్గు విజయలక్ష్మి ( వగ్గు భిక్షపతి సార్),మద్ది సంధ్య, కోటగిరి ఎల్లమ్మ, అనుముల విజయలక్ష్మి,బాలకుల్ల స్వరూప,చిలుకూరి విజయలక్ష్మి, గోధుమకుంట సరళ,పాపకారి నర్సింహారెడ్డి లు తమ వంతు ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలిచారు. చిన్ననాటి మిత్రుణ్ని మరవకుండా,అతని కుటుంబానికి తోడుగా నిలవడం నిజమైన మానవధర్మం అని వారు తెలిపారు. ఇంకా సహాయహస్తం అందించదలచిన దయాహృదయులు ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** మామిడాల గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ సేవకుడిగా మీ కుటుంబంలో మీ బిడ్డగా అందరికీ అండగా ఉంటూ పనిచేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొడ్డు సైదులు అన్నారు. సోమవారం మామిడాల గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అభ్యర్థి ఓట్లను అభ్యర్థిస్తూ మాట్లాడారు. గ్రామ అభివృద్దే తన ధ్యేయమని, ప్రజలకు సేవ చేయడం కోసం సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను మెజారిటీతో గెలిపిస్తే గ్రామ ప్రజలతో మమేకమై విశ్వాసంతో పని చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని, గతంలో ఆశీర్వదించి గెలిపించినట్లే మీరందరూ ఉన్నారనే ధైర్యంతో మీ ముందుకు వస్తున్నానని మీ దీవెనలు మీ ఆశీస్సులు తనపై ఉండాలని మీ బిడ్డగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాకుబ్ నాయక్, నాయకులు సమ్మయ్య, విజయ్, కేశవులు, యాకయ్య, సైదులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి



**అనంతగిరి మేజర్ న్యూస్:**మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో సూర్యనారాయణ ఎన్నికల నియమావళి కి సంబంధించిన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అభ్యర్థులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. ప్రచారానికి ఉపయోగించే వాహనానికి,లౌడ్ స్పీకర్లకు తప్పకుండా అనుమతి పొందాల్సి ఉంటుందని ఇట్టి అనుమతుల కోసం మండల తహసీల్దార్ సంప్రదించాలన్నారు. అనుమతులు లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా ఓటర్లను ప్రలోభ పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన చట్టపరంగా చర్యలు ఉంటాయని ఎన్నికల్లో నమోదైన కేసులు అంత తేలికగా పరిష్కారం కావని అన్నారు. కాబట్టి అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ప్రచారాన్ని నిర్వహించాలని, పోలింగ్ కేంద్రంలోకి సెల్ఫోన్లను తీసుకువెళ్లొద్దని గెలిచాక విజయోత్సవాలను నిర్వహించరాదని తెలిపారు. డిసెంబర్ 18 తర్వాత మాత్రమే విజయోత్సవాలు జరుపుకోవడానికి అనుమతి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హిమబిందు,ఎంపీడీవో హరిసింగ్, ఎస్సై నవీన్ కుమార్,మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు,ఏఎస్వో శ్రీనివాస్, వివిధశాఖల అధికారులు,సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి సర్పంచ్ గా ఆదరించండి



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో, వైస్ ఏపీపై మట్టిపల్లి శ్రీశైలం సమక్షంలో ఇదివరకు చేసిన అభివృద్ధిని చూసి ఆదరించండని మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి సంబంధించిన బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మిడిదల రమేష్ గ్రామ ప్రజలను కోరినారు. సోమవారం కొత్తగూడెం గ్రామంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ , బి ఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ మట్టిపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో ఒక కోటి70 లక్షలు రూపాయల నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం, వాటర్ ప్లాంట్, డ్రైనేజీ సౌకర్యం లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గ్రామానికి సంబంధించిన మిగిలి ఉన్న అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయుటకు టిఆర్ఎస్ పార్టీతో జరిగిన గత అభివృద్ధిని చూసి గ్రామపంచాయతీ ఎన్నికలలో నా యొక్క గుర్తు బ్యాట్ పై ఓటు వేసి గెలిపిస్తారని బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మేడుదల రమేష్ కొత్తగూడెం గ్రామ ప్రజలను కోరినారు .

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులని , వార్డు సభ్యుల అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభంకుమార్ రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎన్నికల ప్రచార ర్యాలీ జలాల్పురం గ్రామం నుండి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్టమైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా మండలంలోని జలాల్పురం , మెహర్ నగర్, హైదర్పూర్, భీమన పల్లి, కనుముక్కుల, దంతూరు, జిబ్లక్ పల్లి, వంక మామిడి, ధర్మారెడ్డి పల్లి, గోస్ కొండ, రామలింగంపల్లి, ఇంద్రియాల, పెద్ద రావులపల్లి, కప్రాయపల్లి, జూలూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థులతో కలిసి  ఓటు అభ్యర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనతో గ్రామాలన్ని అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే చాలా హామీలను నిలబెట్టుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి గ్రామాల అభివృద్ధి తోనే సాధ్యమవుతుందని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ముందుకెళుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో నిలబడ్డ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థులనుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తడక వెంకటేశ్వర్లు, మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, భారత



లవ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి,  గ్రామ ఇన్చార్జులు తడక రమేష్, కొట్టం కరుణాకర్ రెడ్డి, మన్యం వెంకట్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, గునీగంటి రమేష్ గౌడ్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ అభ్యర్థులు కాసుల అంజయ్య,శాపాక శంకర్, ఆకుల శ్రీలత మధుసూదన్, కంటే భవాని లింగ స్వామి, చుక్క శోభా శంకర్, గోరుగంటి సువర్ణ రవీందర్, మచ్చ శ్రీనివాస్, సురివి వెంకటేష్, మునుకుంట్ల నరేష్ గౌడ్, మండల అరుణ నరసింహ, గుగు లోతు మహిపాల్ నాయక్, మక్తాల సైదమ్మ గోవర్ధన్, మోటా బాలకృష్ణ, నాయ కులు కూసుకుంట్ల కొండల రెడ్డి, ఏర్పుల శ్రీనివాస్,పాక రమేష్, బంటు గణేష్, లింగస్వామి,ఆదిమూలం శ్రీనివాస్,నక్క శ్రీనివాస్ రెడ్డి, దర్శన్ రెడ్డి, పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలలో అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**డిసెంబర్ 14న జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,ఎలాంటి అలజడులు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలలో ముందస్తుగా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండాలని పోలీసు కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఎలాంటి అల్లర్లు సృష్టించినా,ఎన్నికల నియమాలని ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.అన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగేలాప్రజలుసహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుళ్లు సూర్యనారాయణ వెంకటేశ్వర్లు పోలీస్ కానిస్టేబుల్ యూనూస్ అనిల్ యాదయ్య సుదర్శన్ శ్రీను  పాల్గొన్నారు.

## ప్రచారంలో ముమ్మరంగా దూసుకెళ్తున్న గరిక



**రామన్నపేట మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో స్థానిక ఎన్నికల వాతావరణం వేడెక్కింది ఈ తరుణంలో కాంగ్రెస్ అభ్యర్థి గరిక సత్యనారాయణ తన ఉంగరం గుర్తు మీద ప్రజల అమూల్యమైన ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో ముమ్మరంగా దూసుకు వెళ్తున్నారు, తనను సర్పంచిగా ఎన్నుకుంటే ఈ పట్టణ కేంద్రాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో అభివృద్ధి చేస్తానని పలు హామీలు ఇస్తున్నారు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు, వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చిన్నలు పెద్దలు భారీ జన సందోహం మధ్య ప్రచార హోరు సాగుతుంది.

## కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి




**ఆలేరు, మేజర్ న్యూస్:**ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశం పార్టీ అధిష్టానం మరియు స్థానిక శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్పు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ద్వారానే సాధ్యమవుతుందని, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని నాయకులు పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రధాన హామీలను రైతులకు ?2 లక్షల రుణమాఫీ,మహిళా సంఘాలకు వడ్డీ లేకుండా రుణాలు,ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,?500కే గ్యాస్ సిలిండర్,రైతు పంటలకు గిట్టుబాటు ధర,నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాలు వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ పాలనలోనే అమలు అవుతాయని,కాబట్టి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బలపరచాలని వారు కోరారు.ఈ కార్యక్రమం టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు జనగామ ఉపేందర్ రెడ్డి,పల్లె శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది.సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ.ఎజాజ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వర రాజు,ఆలేరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి,పిఏసిసిఎస్ డైరెక్టర్ కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి,ముదిగొండ శ్రీకాంత్,శ్రీశైలం,బండి నాగయ్య,నాగిళ్ల కర్ణాకర్ రెడ్డి,ఆలేటి పాండు,ఎండి.బాబా తదితరులు పాల్గొన్నారు.

## హోరాహోరీగా ప్రచారం

**నిడమనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్రామ పంచాయితీలలో రాజకీయ పార్టీల సర్పంచ్, వార్డు మెంబర్ల అభ్యర్థుల ప్రచారాలు  హోరా హోరీగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల ప్రచారాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునే దిశగా ఇరు పార్టీల అభ్యర్థులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపు పై ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తూ కాంగ్రెస్, టిఆర్ఎస్ అభ్యర్థులు  శేషరాజు సంధ్య, బొల్లం సునీత సోమవారం స్థానికనాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

## అలజడులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్



**నూతనకల్,మేజర్ న్యూస్:**గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని,ఎలాంటి అలజడులు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు.సోమవారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలలో ముందస్తుగా  ఎలాంటి గొడవలు జరగకుండా ఉండాలని కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని ఎలాంటి అల్లర్లు సృష్టించినా,ఎన్నికల నియమాలని ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.అన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ కవాతులో తుంగతుర్తి సీఐ నరసింహా రావు, ఎస్సై నాగరాజు,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ లో భారీగా చేరికలు



**బీబీనగర్,మేజర్ న్యూస్:**  మండలంలోని పడమటి సోమవారం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు దాదాపు 40 మంది మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్ సమక్షంలో సర్పంచ్ అభ్యర్థి బద్దం అంజయ్య,దాసన్న ఫౌండేషన్ చైర్మన్ తంతరపల్లి ప్రదీప్ కుమార్ గౌడ్ తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సుధాకర్ గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో దేశం శ్రీనివాస్ గౌడ్,ఆముధాల సదానందం,నూనె రాములు,బద్దం రామలింగం బద్దం ఉపేందర్,తంతరపల్లి దిలీప్ కుమార్, బొమ్మగోని విజయ్,బద్దం మహేశ్వరం, బద్దం హరిబాబు,బుర్రి మోహన్, నూనె భరద్వాజ్, బద్దం వంశీ, బద్దం లోకేష్,చేరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు తాజా మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి ఉస్మాన్,మాజీ సర్పంచ్ జంగయ్య యాదవ్,మాజీ దేవాలయ చైర్మన్ మాజీ వాకిటి బస్వరెడ్డి,భువనగిరి నియోజకవర్గ యూత్ సెక్రెటరీ తలబోయిన నిఖిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు అన్నదానం ప్రారంభం



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలో అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న నిత్యాన్నదానాల్లో భాగంగా కొండవీటి సుబ్బారావు ఆర్థిక సహాయంతో సోమవారం జరిగిన అన్నదానాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ నిర్ణయిని వెంకటరత్నం బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ అన్నదానాలు పుణ్యకార్యం లాంటిదని అన్నారు. ప్రతి సంవత్సరం 50 రోజుల పాటు అయ్యప్పలకు అన్నదాన నిర్వహిస్తున్న ఆలయ కమిటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు అన్నదాతలు మరియు లైటింగ్ ప్రసాద్,విద్యాసాగర్  పాల్గొన్నారు.

# రాజేష్ మృతి విషయంలో మా సహనాన్ని పరీక్షించవద్దు

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ



**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడలో దళిత బిడ్డ రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై చర్యలు తీసుకునే విషయంలో మా సహనాన్ని పరీక్షించోద్దని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోలీసులను హెచ్చరించారు. సోమవారం కోదాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజేష్ మరణానికి కారకులైన ఎవ్వరిని మేం వదలం అని అన్నారు. మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై, గ్రామీణ సిఐ అనంతగిరి పోలీసులపై ఇద్దరు డిఎస్పీలకు, ఎస్పీకి ఫిర్యాదు చేసిన కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. దళితుల ప్రాణాలంటే లెక్క లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకో చట్టం సామాన్యుడి కో చట్టమా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై మంత్రి,ఎమ్మెల్యే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసే కార్యక్రమాలు చేపడతాం అన్నారు. రాష్ట్రంలోఎక్కడ లాక్ అప్ డెత్ లు జరిగినా మా దళితులే చనిపోతున్నారు అన్నారు. పోలీసుల చేతుల్లో దళితుల మృతి రాజేష్ తో ఆగిపోవాలని అన్నారు. అందుకోసం రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. అవసరమైతే కేసీఆర్, కేటీఆర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ తో పాటు అన్ని పార్టీలను కలిసి ఉద్యమాన్ని సిరియస్ గా ముందుకు తీసుకెళ్తాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, కుక్కల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..



**చింతపల్లి,మేజర్ న్యూస్:** బీసీ బిడ్డను ఆదరించండి అని ,అన్ని వర్గాలకు న్యాయం చేస్తానని సర్పంచ్ అభ్యర్థిఅంగిరేకుల .గోవర్ధన్ అన్నారు.ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల రూపకల్పనకు అహర్నిశలు కృషి చేస్తానని మండల పరిధిలోని గొడగొండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంగిరేకుల. గోవర్ధన్ అన్నారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన ప్రచారకార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.గ్రామ ప్రజలు, నాయకులు తనను ఆశీర్వదించి ,సర్పంచ్ ఎన్నికల్లో ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,గ్రామానికి తార్ రోడ్డు వేయిస్తానని, అదేవిధంగా నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా చొరవ తీసుకుంటానని,గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార మార్గాన్ని ఎంచుకొని కార్యసాధనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామాభివృద్ధి కొరకై వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ,ప్రజలంతా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు నెంబర్లు ,గ్రామ పెద్దలు,పార్టీ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:**తండాలను గ్రామ పంచాయతీలను చేసి గిరిజన బిడ్డలకు స్వాభిమానంతో నిలబెట్టిన ఘనత కేసీఆర్ దే అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ అన్నారు.చింతపల్లి మండలం ధైర్యపూరి తండాకు చెందిన 15కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ .రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....పోడు భూములకు పట్టాలిచ్చి గిరిజనులకు భూమిపై హక్కు కల్పించారు.గిరిజన బిడ్డలకు 6 నుండి 10 శాతం రిజర్వేషన్ పెంచి అన్ని రకాలుగా ఆదుకుంది కేసీఆర్ గారే అని ఆయన గుర్తు చేశారు.తండాలను కంటికి రెప్పలా కాపాడుకున్న తండాల్లో గులాభి జెండా ఎగరవేయాల్సిన బాధ్యత గిరిజన బిడ్డల మీద ఉందని గుర్తుచేయడం జరిగింది.పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ .బిల్యా నాయక్, మాజీ సర్పంచులు బిచ్య నాయక్, బాల్ సింగ్, చందర్ తదితరులు ఉన్నారు.

# ఇస్కబావిగూడెం గ్రామ పంచాయతీని అన్నివిధాల అభివృద్ధిచేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మిర్యాలగూడ నియోజవర్గం మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామపంచా యతీనిఅన్నిరంగాలలోఅభివృద్ధి చేస్తానన గ్రామ పంచాయితీ టిడిపి బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తంగేళ్ల లలిత సీతారాంరెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇస్క బావిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తంగేళ్ల లలిత సీతారాంరెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాటాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. గ్రామస్తులు తనను చేరదీసి సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే గ్రామ పంచాయతీ ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని మోడల్ విలేజ్ గా అభివృద్ధి పరుస్తారని ఆమె అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి రక్షణ వ్యవస్థను మరింత పటిష్టంగా ఏర్పాటు చేస్తారనన్నారు. తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటానని ప్రజలు తనను ఆశీర్వదిస్తే నిరంతరం గ్రామ సేవలుసేవలోగడుపుతానన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

# "ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా"



**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:** మండలంలోని రాఘవపురం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి యరుకల యతీశ్వర్ మాట్లాడుతూ నన్ను గెలిపిస్తే రాబోయే ఐదేళ్లలో మన ఊరు రూపురేలు మారిపోయే విధంగా అభివృద్ధి చేస్తానని ఒకసారి నన్ను ఆశీర్వదించాలని కోరారు గ్రామంలో జరిగే ప్రతి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయంగా 3116 అందజేస్తానని ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నటువంటి దుప్పల్లి స్టేజి దగ్గర నుండి గ్రామానికి అనుసంధానం చేస్తూ బీటీ రోడ్డు నిర్మాణం,పల్లెర్ల రాఘవాపురం గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణం గ్రామానికి బస్సు సౌకర్యం కొరకు కృషి చేస్తానని ఊరగండి దగ్గర కల్వర్టు నిర్మాణం ఎస్సీ కమ్యూనిటీ మరియు బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తూ మన గ్రామంలో మొబైల్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేసి ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య పరీక్షలు చేయించి మందుల పంపిణీ సౌకర్యం మన గ్రామంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత కంటి వైద్య క్యాంపు నేను హామీ ఇచ్చిన అభివృద్ధి పనులు చేస్తానని నా యొక్క గుర్తుపై మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని కోరుకుంటున్నాను

# తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ అధ్యక్షులు అంజి నాయక్



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** ఉస్మానియా యూనివర్సిటీ కి రూ 1000 కోట్ల నిధులు మంజూరు చేస్తున్న ప్రపంచ స్థాయి యూనివర్సిటీలకు దీటుగా అభివృద్ధి చేయడానికి ఈనెల 10న రాబోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థులు విద్యార్థి సంఘాలు నాయకులు స్వాగతం పలుకుతున్నామనీ తెలంగాణ గిరిజన శక్తి హుజూర్నగర్ అధ్యక్షులు గుగులోతుఅంజి నాయక్ ఓ ప్రకటనతెలిపారు.రాష్ట్రంలోనే యూని వర్సిటీలో ఖాళీ ఉన్న టీచింగ్ ఉద్యో గాలకు భర్తీలపై స్పష్టతఇవ్వాలని. రాష్ట్రంలో ఖాళీ ఉన్న ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని నిరుద్యోగ భృతి పై స్పష్టత ఇవ్వాలని. ఎలాంటి పైలో ఫిష్ రాని పరిశోధక విద్యార్థులకు నెలకు 7500 చొప్పున స్కాలర్షిప్లు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి ఆలోచన చేయాలన్నారు గత ప్రభుత్వంలో ఉస్మానియా యూనివర్సిటీ పూర్తి నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు

# పున్న కైలాష్ నేత కి సన్మానం

**హాలియా, మేజర్ న్యూస్.**



నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు గా పున్నా కైలాష్ నేత ఎన్నికైనందున అనుముల మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కుకుడాల ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య , కోశాధికారి నామిని సుధాకర్ , గౌరవ సలహాదారులు కొంగరి రమణయ్య నల్లగొండలో జిల్లా అధ్యక్షునికి అనుముల పద్మ సంఘం ద్వారా పుష్పగుచ్చమిచ్చి, శాలువా తో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు,యువకులు తదితరులు పాల్గొని అభినందించారు .

# గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గజ్జి లింగయ్య యాదవ్ అన్నారు. నాకు ప్రకటించిన ఉంగరం గుర్తు పై ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గజ్జి లింగయ్య మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అయిన నన్ను భారీ మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి దోహదపడేలా ఓటర్ మహాశయులు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ అబ్బాస్,మార్కెట్ డైరెక్టర్ కిష్టు నాయక్,శేఖర్ రెడ్డీ,దేవేందర్,రాజు సమ్మయ్యా,నిర్మల సోమ్మక్క,లక్ష్మమ్మ, పద్మ,కమలమ్మ, ఐలమ్మ పాల్గొన్నారు.

# మల్లాపురం గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తా

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**మల్లాపురం గ్రామాన్ని అన్ని రంగాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తానని మల్లాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పల్లెపాటి మాధవులు అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మల్లాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పల్లెపాటి మాధవులు బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను గతంలో ఉపసర్పంచ్ గా పని చేశానని ఉప సర్పంచ్ గా పనిచేసిన కాలంలో గ్రామంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగేలా నిరంతరం కృషి చేశారని అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్క ఇల్లు తనకు తెలుసని అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతారని అన్నారు. ఈ ఎన్నికల్లో తనను గ్రామస్తులు చేరదీసి సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే గ్రామంలో అన్ని రంగాలలో అభివృద్ధిని పెద్ద ఎత్తున చేస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారని అన్నారు. అదేవిధంగా గ్రామాన్ని మోడల్ విలేజ్ గా పెద్ద ఎత్తున అభివృద్ధి పరుస్తారని అన్నారు. యువతకు మహిళలకు అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు నిరంతర పరిష్కరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతారని, ప్రతి ఇంటికి కృషి చేస్తారని అన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి రక్షణ వ్యవస్థను మరింత పటిష్టంగా ఏర్పాటు చేస్తారని అన్నారు. అదేవిధంగా అభివృద్ధి కూడా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు యువకుడైన తనకు అవకాశం కల్పించాలని గ్రామంలో యువకులకు,



విద్యార్థులకు అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని తెలిపారు. తాను నిరంతరం ప్రజల మధ్య ఉంటారని ప్రజలతో కలిసిమెలిసి ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తే నిరంతరం వారి సేవలో గడుపుతానని అన్నారు. మల్లాపురం గ్రామ అభివృద్ధికి శక్తి వచ్చిన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి వార్డులో కాలనీలో పెద్ద ఎత్తున బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

## వట్టిపల్లి గ్రామంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** వట్టిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బూరల బిక్షపతికి మద్దతుగా కాంగ్రెస్ మండల మహిళా యువ నాయకురాలు మెండు దీపికా రెడ్డి గ్రామంలో గడపగడప ప్రచారం ముమ్మరం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి దీపికా రెడ్డి అక్కడ ఉన్న ఓటర్లకు వివరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు నియోజకవర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అహర్నిశలు డెవలప్ చేస్తున్నట్లు దీపికా రెడ్డి ఓటర్లకు వివరించారు. వట్టిపల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

## కరాటే పోటీల్లో కిట్స్ విద్యార్థినుల ప్రతిభ



**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నులు, సుమన్ ఫోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం లో నిర్వహించిన నేషనల్ ఛాంపియన్షిప్ పోటీల్లో విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు బి. శిరీష,ఎం. అంజలి బంగారు పతకాలు సాధించారు. జె. రవళి, పి. విజయ వెండి పతకాలు సాధించారు. ఈ పతకాలను ప్రముఖ నసినీ కళాకారుడు సుమన్ చే అందు కొన్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళ పల్లి గాంధీ పల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, విభాగాధిపతి రమేష్, అధ్యాపకులు అభినందించారు.

## అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా



**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** అవకాశం ఇవ్వండి కోటియా నాయక్ తండాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా అని కోట్యా నాయక్ తండ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ రామోజీ నాయక్ అన్నారు. స్థానిక ఎలక్షన్ల నేపథ్యం లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుండ్ల బండ తండ గ్రామంలో ఘనంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ ఇం చార్జిగా విచ్చేసిన రాజా నాయక్ తండ, మొండి చింత తండ ఏకగ్రీవ సర్పం చులు మాట్లాడుతూ గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఈ గ్రామప్రజలు కాంగ్రెస్పార్టీనుండి హైమావతి రామోజీని సర్పంచిగా ఏకగ్రీవం గా ఎన్నుకున్నారని, అప్పటి ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వకపోయినా, తండాను అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగు తుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను అమలుపరచిందని, ఇదే తండాలో ఒకప్పుడు ఎటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లేవని, కాంగ్రెస్ ప్రభు త్వం రాగానే పేదవాలందరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయని, అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశానన్నారు. కావున ఈసారి కూడా ఆశీర్వదించి మెజారిటీతో గెలిపిస్తే ఈ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా అని తెలిపారు.

## కేవీకే గడ్డిపల్లిలో పోషక వరిసాగుపై అవగాహన



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** సోమవారం నాడు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ ఆధ్వర్యంలో బయోఫోర్టిఫైడ్ వరి పంటపై ఏర్పాటు చేసిన సామూహిక ప్రదర్శన క్షేత్రాల కార్యక్రమంలో భాగంగా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో రైతులకు లిడి.ఆర్.ఆర్%-%48 (దాన్-48)లి బయోఫోర్టిఫైడ్ వరి విత్తనాలను కే.వీ.కే శాస్త్రవేత్తలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడిన కే. వి.కే శాస్త్రవేత్త ఎ. కిరణ్ మాట్లాడుతూ, డి.ఆర్.ఆర్%-%48 సన్నగింజ రకం, 135%-%140 రోజుల వ్యవధి జింక్ 23.3 పిపిఎమ్ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ%-%51.1) కలిగిన పౌష్టిక వరి రకం అని తెలిపారు. ఈ రకాన్ని భారత వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్), రాజేంద్రనగర్ అభివృద్ధి చేసిందని వివరించారు. ఇది ఎండాకు తెగులు తట్టుకునే జన్యువులు కలిగి ఉండటం వల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని చెప్పారు. రైతులకు విత్తనాలను పంపిణీ చేయడంతో పాటు పంటలో చీడపీడలు, తెగుళ్లు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, రైతులకు సరైన సాగు పద్ధతులులిలి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బయోఫోర్టిఫైడ్ వరి వినియోగం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే లిలిపోషకాహార లోప సమస్యలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, సి. హేచ్. నరేష్, డి. ఆదర్శ్, ఎన్. సుగంధి,35 మంది రైతులుపాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దు



**చిట్యాల, మేజర్ న్యూస్:**గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో పోలీస్ శాఖ వారు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి సీఐ కే నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే కఠిన చర్యలు చేపడతామని తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫైనాన్స్ లిటరసీ పై అవగాహన కార్యక్రమం




**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత పై విషయపరిజ్ఞాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ బి ఐ కోదాడ బ్రాంచ్ మేనేజర్ రాయల శివకుమార్ పాల్గొని విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక విషయాల ప్రాథమిక పరిజ్ఞానాన్ని తెలియజేసినారు. విద్యార్థులు డబ్బును ఎక్కడ పొదుపు చేయాలి, ఏ మేరకు ఖర్చు చేయాలి, బ్యాంకులలో పొదుపు చేయటం వలన ఉండే ఉపయోగాలను వివరించారు. ఆన్లైన్, సెల్ ఫోన్ల ద్వారా జరిగే ఆర్థిక మోసాలు, పరిష్కార మార్గాలను తెలిపారు . విద్యార్థులకు బ్యాంకింగ్ అందించే పొదుపు ఖాతాలు, సౌకర్యాలు, సేవలు ,గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థి దశ నుండే పొదుపు చేసే అలవాటు, బ్యాంకు వ్యవహారాలు తెలుసుకోవడం, జమ, ఖర్చుల ఆర్థిక ప్రణాళికతో మెరుగైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాఠశాల విద్యార్థులకు ఫైనాన్స్ లిటరసీ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాల నిర్వహణను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ బి ఐ ఫీల్డ్ అసిస్టెంట్ శివక్రిష్ణ పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ పాఠశాల ఫైనాన్స్ లిటరసీ కార్యక్రమా ల నిర్వహణ ఉపాధ్యాయులు బడుగుల సైదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు..ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అల%శీ%కరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్ఛారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

# బుద్ధవనంను సందర్శించిన దక్షిణాసియా దేశాల రాయబారులు

**నాగార్జునసాగర్,మేజర్ న్యూస్:**తెలంగాణ ప్రభుత్వం నాగార్జునసాగర్ లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం వారసత్వ థీమ్ పార్క్ తమను ఎంతో ఆకట్టుకుందని దక్షిణాసియా దేశాల రాయబారులు అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొనటానికి వచ్చిన ప్రతినిధులు మలేషియా హై కమిషనర్ ముజఫర్, షాబిన్ ముస్తఫా, నేపాల్ రాయబారి డాక్టర్ శంకర్ ప్రసాద్ శర్మ, భూటాన్ రాయబారి మేజర్ జనరల్ వెట్ సోప్ నాంగ్వెల్, థాయిలాండ్ రాయబారి చావనార్ట్ తంగ్ సుపంత్, ఆమె కార్యదర్శి రుచీ సింగ్ సోమవారం నాడు బుద్ధ వనాని సందర్శించారని బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధవనం ఎంట్రన్స్ ప్లాజా వద్ద వారికి తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయల ప్రకారం కోలాటం డప్పుల నృత్యాలమధ్య స్వాగతం పలికారు. బుద్దవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య బౌద్ధ శాలువాలతో పుష్పగుచాలతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాయబార్ల బృందం బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద, మహా స్తూపం లోని ఆచార్య నాగార్జున విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు. అనంతరం సమావేశ మందిరం లో బుద్ధ వనములో నిర్మాణంలో ఉన్న బుద్దిస్ట్ డిజిటల్ ఎక్స్పీరియన్స్ మ్యూజియాన్ని, తెలంగాణలో బౌద్ధ వారసత్వం పై వీడియోలను వారు వీక్షించారు. బుద్ధ వనం ప్రత్యేకతల గురించి ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో బౌద్ధ విషయ నిపుణులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి వారికి వివరించారు. మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ లోని మహాబోధి బుద్ధ విహార సంచాలకులు బుద్ధ పాల ప్రత్యేక బౌద్ధ ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం బుద్ధవనం సందర్శించిన రాయబారులను ఆశీర్వదించారు. బుద్ధవనం లోని వివిధ విభాగాలను సందర్శించిన రాయబారులు మాట్లాడుతూ ఇంత పెద్ద మహాస్థూపాన్ని, దాని చుట్టూ ఉన్న వేలాది శిల్పాలను,ఎన్ని రకాల స్థూపాల నమూనాలను శ్రీలంక బుద్ధుని శిల్పాన్ని, జాతక కథ శిల్పాలను



ఒక్కచోట చూడడం గొప్ప విషయమని వారు అన్నారు. 1700 సంవత్సరాల తర్వాత అమరావతి శిల్పకలకు మళ్లీ ప్రాణం పోశారని మహా స్తూపం అంతర్భాగంలోని అలంకరణ తమను ఎంతో ఆకట్టుకుందని ఈ సందర్భంగా వారు తెలంగాణ ప్రభుత్వాన్ని కొనియాడారు. అనంతరం విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి తెలంగాణ టూరిజం హోటల్స్ జీఎం నాథన్, ఏ జి ఎం జంగయ్య రాయబార్ల బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. అటు తర్వాత సుందరంగా అలంకరించిన తెలంగాణ టూరిజంలాంచీలోనాగార్జునసాగర్ జలాశయంలో విహరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర బుద్దవనం ఆర్ట్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు, లాంచీ యూనిట్ మేనేజర్ హరి, విజయ విహార్ మేనేజర్ కిరణ్, స్థానిక సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య, పెద్దవూర ఎస్సై ప్రసాద్ నందికొండమున్సిపాలిటీ కమిషనర్ వేణు,రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక టూరిజం శాఖ అధికారులు ఈ బృందం వెంట ఉన్నారు.

## గ్రామ అభివృద్ధి నా ధ్యేయం



**గుండాల, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధి నా దేయమని గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని గుండాల మండల సీతారాంపురం గ్రామానికి చెందిన ఇండిఎండెంట్ అభ్యర్థి మలిపెద్ది మమతా సురేందర్ రెడ్డిలు సోమవారము విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీతారాంపురం గ్రామాన్ని విద్య వైద్యం పారిశుద్ధ్యం కరెంటు మంచినీరు కుటీర పరిశ్రమలతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలు ఆశీర్వదిచ్చి నన్ను గెలిపిస్తే వెన్నంటూ ఉండి గ్రామంలోని నిరుపేదలకు అన్ని విధాల సహాయ సహకారాలు చేస్తానని మమతారెడ్డి అన్నారుఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాల ఫండ్స్ తీసుకొచ్చి గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు గత సంవత్సరం ఉన్న అభివృద్ధి చేయలేదని ఇప్పుడు నన్ను గెలిపిస్తే గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల కృషి చేస్తానన్నారు గ్రామం కోసం నా ఉద్యోగాన్ని రాజీనామాచేసి గ్రామాన్ని అభివృద్ధిచేయాలనియోచనతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశానన్నారు అనంతరం గ్రామానికి రోడ్ల సౌకర్యాన్ని సిసి రోడ్ల సౌకర్యాన్ని చేపిస్తానన్నారు మీరు భర్త సురేందర్ రెడ్డి అత్తామామలు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ తోనే అభివృద్ధి సాధ్యం గుగులోతు సుధాకర్ నాయక్



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా నియో జకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని సింగారం తండా కాంగ్రెస్ పార్టీ స ర్పంచి అభ్యర్థి సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని సింగారం తండా గ్రామం లో ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ సర్పంచిగా నన్ను గెలిపిస్తే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో సింగార తండా గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు ఈనెల 11 నా జరగబోయే పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలు ఉద్దేశిం చి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం పార్లమెంటరీ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ చామ ల కిరణ్ కుమార్ రెడ్డి గెలవడం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మందల స్వామి గెలవడం ఇది మనఅదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఇలాంటి సమయంలోనే మన సింగారం తండా గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి గ్రామ సర్పంచ్గా గెలుపొందడం గ్రామ అభివృద్ధికి చాలా అవసరం అందువలన ఈ విషయాన్ని ప్రజలు గమ నించి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి సుధాకర్ నాయక్ కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఖాయం

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**



తుంగతుర్తి నియోజకవర్గం లోని 7 మండలాలల్లో డిసెంబర్ 11 న జరగనున్న మొదటి విడత పోలింగ్ లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్పంచ్ ల వల్లనే సాధ్యం అవుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రెబల్ మరియు స్వతంత్ర అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. నాగారం గ్రామంలో జనరల్ రిజర్వేషన్ వస్తే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి ని సర్పంచ్ అభ్యర్థి గా నిలబెట్టం లో అంతర్యం ఏమిటి అని ప్రశ్నినించారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నాగారం మండలానికి ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల భూమి లేని జగదీశ్ రెడ్డి ప్రభుత్వ భూములను కబ్జా చేసి వందల ఎకరాలు సంపాదించడని ఆరోపించారు. కేసీఆర్, కెటీఆర్ లతో పాటు అక్రమ సంపాదనతో నాగారంలో రాజకోట లాంటి భావనన్నా నిర్మించుకున్నాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో కలిసి నియోజకవర్గం లో దళిత బంధు, ఇసుక దందా, భూ దందాలు, అక్రమ దందాలు చేసిన చరిత్ర నీదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా కిషోర్, జగదీశ్ రెడ్డి లను నియోజకవర్గం నుండి తరిమి కొట్టారని అన్నారు. ఇప్పుడు కూడా గ్రామాలలోని ప్రజలు తమ ఓటుతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి తండ్రి ని చిత్తు చిత్తు గా ఓడించాలని నాగారం గ్రామ ప్రజలను కోరారు. డిసెంబర్ 11న కాంగ్రెస్ బలపరిచ్చిన అభ్యర్థులను ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, పిఏసిఎస్ చైర్మన్ పాలేపు చెంద్రశేఖర్, సీనియర్ నాయకులు సుంకరి జనార్దన్, మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య, మూల అశోక్ రెడ్డి, వీరు నాయక్,అబ్బాస్, భాస్కర్, సుధాకర్, బత్తుల శ్రీను, హఫీజ్,వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**



గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలంలోని ఆమనగల్లు,లక్ష్మీదేవిగూడెం, రావులపెంట, సల్కునూరు, శెట్టిపాలెం , తదితర గ్రామాల లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులగెలుపు కోసంమిర్యాలగూడ శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి విస్తృత ప్రచారం చేపట్టారు.అదేవిధంగా దామరచర్ల మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించగా,మిర్యాలగూడ మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ తనయుడు, యువ నాయకుడు బత్తుల సాయి ప్రసన్న కుమార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహిస్తూ గడప గడపకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే, రైతు ప్రభుత్వం అని దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసిందికాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేద వాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సప్సిడీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఎలా అనేక సంక్షేమాలుతీసుకోచ్చిందన్నారు. ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ,మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి

**మిర్యాలగూడ (వేములపల్లి), మేజర్ న్యూస్:**డిసెంబర్ 14న జరిగే రెండవ



విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామపంచాయతీ సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వలంపట్ల లక్ష్మమ్మ పోషయ్య గ్రామపంచాయతీలోని పలు వార్డులలో తన మద్దతుదారు లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన మరుక్షణం నుండి గ్రామ ప్రజలసంక్షేమం గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేక దేవరాజ్, తాజా మాజీ ఎంపిటిసి లలిత కోల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో ప్రచార హోరు





## ప్రచారంలో ముందున్న కాంగ్రెస్ వెనక పడ్డ బిఆర్ఎస్ బిజెపి బలపరిచిన అభ్యర్థినే లేరు

**కొండమల్లేపల్లి మేజర్‌న్యూస్‌:** నల్లగొండ జిల్లా దేవరకొండ డివిజన్లోనే మేజర్ గ్రామపంచాయతీగా పేరున్న కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో నామినేషన్లు విత్ర్డాళ్లు కాకముందే గెలుపు ఖాయం అయినట్లుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పసునూరి యుగంధర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. యుగేందర్ రెడ్డి అన్న మేమంతా నీ వెంటే అన్నట్లుగా గ్రామ ప్రజలు అధిక ఓటర్లు ఇప్పటికే గెలిచేసావని ప్రచారాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటికే రెబల్గా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు వేసినప్పటికీ వారిని ఏమాత్రం పార్టీ పరిగణలోకి తీసుకోకుండా ప్రచారంలో దూసుకుపోతున్నారు అంటే పేరు ప్రచార బలం ఎలా ఉందో అర్థం చేసుకోక తప్పదేమో ! టిఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ అభ్యర్థి సరైన వారు ముందుకు రాకపోవడంతో బిజెపి పార్టీలో ఉన్న మాజీ ఎంపీటీసీ చనమోని శివ గౌడ్ టిఆర్ఎస్ పార్టీలో చేరి టీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంటే వెనుకబడే ఉన్నారని చెప్పుకోవచ్చు . కాంగ్రెస్ పార్టీలో రెబల్ అభ్యర్థులుగా మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ కార్యకర్త కోట్ల జగదీష్ పటేల్ నామినేషన్లు వేసినప్పటికీ వారి నామినేషన్లను కాంగ్రెస్ పార్టీ ఏమాత్రం పరిగణలోకి తీసుకున్నట్లు కనిపించట్లేదని పార్టీ కార్యకర్తలే కుండబద్దలు కొట్టినట్లు చెబుతున్నారు. మరో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఏ పార్టీ బలపరచకుండా ముందుకు వచ్చి నామినేషన్ వేసినప్పటికీ వారి నామినేషన్లు ఉపసంహరించుకునే టైం దగ్గర పడుతుండడంతో వారిని బొజ్జగించడం కొందరు మొదలుపెట్టారు. వారు ప్రచారంలో ఉండేది లేనిది నేడే తేలన ఉన్నది.

## ముచ్చర్ల మల్లయ్య మృతి బాధాకరం



**చింతపల్లి , మేజర్‌న్యూస్‌:** చాకలి శేరుపెల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల మల్లయ్య గౌడ్ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్. రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మల్లయ్య మృత దేహానికి పూలమాలు లేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాచర్ల .శ్రీశైలం మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. మాచర్ల. శ్రీశైలం, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.

## ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..



**చింతపల్లి ,మేజర్ న్యూస్‌:** ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా అని గోడకొండ్ల స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కాశగోని. వెంకటయ్య అన్నారు. సోమవారం గ్రామ పరిధిలోని వివిధ వార్డులలో ఓటేయాలని కోరుతూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు, యువకులు, పెద్దలు అనే తేడా లేకుండా ముందుకు వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా తాను గ్రామంలో పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల కు అందిస్తామన్నారు. చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు చాలా ఉన్నాయని వాటన్నింటిని తాను సర్పంచ్ అయిన వెంటనే పూర్తి చేస్తానన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా తన సమస్యగా భావించి పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామంలో ఏ గల్లీలోకి వెళ్లినా ప్రజలు తనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. టిడిపి ,భాజపా నాయకులు, వార్డు నెంబర్లు , వెంకటయ్య అనుచరులు, గ్రామ ప్రజలు ,మహిళలు తదితరులు ఉన్నారు. గోడకొండ్ల ,మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం కే .వెంకటయ్య శివయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి శ్రీకాంత్ శర్మ పూజా కార్యక్రమంలో నిర్వహించి, ఆశీర్వదించి, ప్రసాదాలు అందజేశారు.

## ఒక్క సారి అవకాశం ఇవ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా



**బీబీనగర్,మేజర్,న్యూస్:** గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికలలో కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఆశీర్వదించండి రుద్రవెల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సుర్వి సరళ మురళీధర్ రెడ్డి అన్నారు.సోమవారం గ్రామ గ్రామపంచాయతీ ఎన్నిక సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.గత పాలకుల చేతిలో రుద్రవెల్లి గ్రామ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.గ్రామంలో అనేక సమస్యలను గాలికి వదిలేసి మళ్ళీ,పదవుల వ్యామోహంతో ఎన్నిక బరిలో నిలబడటం సిగ్గు చేటని వారు విమర్శించారు.ఎన్నికల ముందు రుద్రవెల్లి నుండి పల్లెగూడం వెళ్ళే రోడ్డు నిర్మించడంలో పూర్తిగా విఫలమైన సంగతి గుర్తు చేశారు.అదేవిధంగా ప్రజల సౌకర్యం నిమిత్తం మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయిస్తామని చెప్పి అదికారంలోకి వచ్చి ఇప్పటి వరకు ఒక రాయి కూడా వేయలేదని అన్నారు.ప్రజలు అన్ని గమనించి గత పాలకులకు గుణపాఠం చెప్పాలని సూచించారుకత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిస్తే గ్రామ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## మల్లయ్య గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** చింతపల్లి మండలం చాకలి శేరుపెల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల. మల్లయ్య గౌడ్ అకాల మరణంతో ఆ గ్రామానికి చెందిన యువకులు పెద్ద ఎత్తున వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. మాచర్ల. శ్రీశైలం రూ.10000, గ్రామ యువత రూ.25,500 ఆర్థిక సాయం చేశారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించాలి



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్‌:** మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ అన్నారు. మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామానికి చెందిన పాత కేసులు ఉన్న పదిమందిని సోమవారం స్థానిక ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ ఆధ్వర్యంలో బైండోవర్ చేసి తాసిల్దార్ వద్ద హాజరు పరిచారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ధారావత్ లాలూ నాయక్ మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎటువంటి అల్లర్లు సృష్టించిన వివాదాలకు దారితీసిన రెండు లక్షల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు జరిమానా తో పాటు జైలుకెళ్తారని, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రవీణ్, బోసు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండి సేవలందిస్తా



రామన్నపేట, మేజర్ న్యూస్:ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవకురాలిగా ఇస్కిల్ల గ్రామ ప్రజలకు సేవలు అందిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ళ చందన వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం నాడు ఉదయం 5వ వార్డు,7వ వార్డు, 1వ వార్డులో పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.గ్రామ ప్రజలు ఒకసారి తనకు సర్పంచ్ గా అవకాశము కల్పించాలని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని తనకు గ్రామ ప్రజలు మద్దతు ఇచ్చి ప్రజలను ఓటు అభ్యర్థించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ పైళ్ల పద్మజ మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల నాయకుడు పులిమామిడి నర్సిరెడ్డి



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** విద్యార్థి నాయకుడిగా ప్రస్థానం మొదలుపెట్టి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ముద్ర వేసుకున్న పులిమామిడి నర్సిరెడ్డి ప్రస్థానం ఎరగండ్లపల్లి గ్రామ ప్రజలకు కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. మూడు సంవత్సరాల నుండి గ్రామ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ అన్నా అని పిలిస్తే తక్షణమే సహాయం చేసే గుణం నర్సిరెడ్డిది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గ్రామంలో యువత ఐకాన్ గా ఆయనకు పేరుంది. ఆదివారం గ్రామ ప్రజలతో మమేకమై గడపగడప తిరుగుతూ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధికి పరుగులు పెట్టిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మంచినీటి సౌకర్యం కోసం మూడు బోర్లు, మహిళల సంస్కృతిక కార్యక్రమాల కోసం ఆర్థిక సహాయం, నిరుద్యోగితంతో ఉన్న యువతకు అవేర్నెస్ కార్యక్రమాలు పండు ముసలి విశ్రాంతర సమయం కోసం బెంచీలను గ్రామంలో పలుచోట ఏర్పాటు చేయించాడు నర్సిరెడ్డి. ఎర్రగండ్లపల్లి గ్రామంలో పులిమామిడి నర్సిరెడ్డి కి ఉన్న ఫాలోయింగ్ ఆయన గతంలో చేసిన అభివృద్ధికి నిదర్శనం. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను వేడుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి బీర్ల ఐలయ్య

**ఆత్మకూర్ (ఎం) మేజర్ న్యూస్:** మండలంలోని 16 గ్రామాల్లో సోమవారం పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ స్థాయిలో ర్యాలీగా పాల్గొన్నారు మండలంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను వారి గుర్తులపై అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు పల్లెర్ల గ్రామంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కంచుకోట అయినటువంటి గ్రామం పల్లెర్ల అని కొనియాడారు బిజెపి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తండ మంజుల నరసింహ గౌడ్ మాట్లాడుతూ బిర్లా ఐలయ్య సారథ్యంలో గ్రామానికి అనేక నిధులు తీసుకువచ్చి పల్లెర్ల గ్రామాన్ని ముందు వరుసలో నిలబెడతానని పల్లెర్ల నుండి ఆత్మకూరు వరకు పల్లెర్ల నుండి కూరెళ్ళ వరకు బీటి రోడ్డు రెన్యువల్ మరియు పల్లెర్ల నుండి రాఘవ పురం వరకు పల్లెర్ల నుండి నర్సాపురం వరకు బీటి రోడ్డు కూరెల్ల రోడ్డు నుండి ముత్యాలమ్మ గుడి వరకు సిసి రోడ్డు మరియు కొత్త కాలనీ నుండి ముత్యాలమ్మ గుడి వరకు సిసి రోడ్డు గ్రామంలో మిగిలి ఉన్న 1000 మీటర్ల సిసి రోడ్లు రజక సంఘం భవనం వేణుగోపాల స్వామి గుడి నిర్మాణం కొరకు ఎండోమెంట్ దేవాదాయ శాఖ ద్వారా రెండు కోట్ల నిధులు మంజూరు కొరకు కృషి చేయాలని ప్రచారంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యేని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా వర్కింగ్ పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి



ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్ ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి సిపిఐ నాయకులు ఉప్పల ముత్యాలు సోలిపురం లింగారెడ్డి పల్లెర్ల తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి బిజెపి మండల నాయకులు ఏదుల్ల మల్లారెడ్డి సోలిపురం నరసింహారెడ్డి ఏలూరు వెంకటేశం ఏలూరు సుదర్శన్ మండల మహిళా నాయకులు కోడిత్యాల పద్మ సామ లత వస్తువుల ఎల్లేష్ యూత్ నాయకులు రవి నవీన్ గోపి మల్లేష్ వార్డు మెంబర్ అభ్యర్థులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉంగరంగుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగుల పల్లి మండలం ఇసుకబావిగూడెం గ్రామ పంచాయతీ సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కల్లూరి అనిత వెంకట్ రెడ్డి సోమవారం గ్రామ ప్రజలను కలిసి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్నిఅభివృద్ధిచేస్తానన్నారు. స్థానిక ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి నిధులు తీసుకొచ్చి గ్రామంలోని సిసి రోడ్లు డ్రైనేజీ పనులు పూర్తిచేసి ప్రజల ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరిస్తానన్నారు . గ్రామపంచాయతీని అభివృద్ధి చేయడమే నా కర్తవ్యం అన్నారు. ఇసుకబావిగూడెం ఓటర్లు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## చిందు యక్షగాన కళాకారుడు పిలుట్ల ముకుందం జన్మదిన వేడుకలు



**రాజపేట,మేజర్ న్యూస్:** బసంతపురం గ్రామంలో చిందు కళాకారుడు పిల్లుట్ల ముకుందం జన్మదినాన్ని బసంతపురం గ్రామ ప్రజలందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల జనరల్ సెక్రెటరీ మెండు భగవాన్ రెడ్డి మాట్లాడుతూ మరుగున పడుతున్న ప్రాచీన కలని ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఎదురైన తన ఆటపాటలతో రాష్ట్ర మొత్తం తిరుగుతూ ప్రాచీన కలను కాపాడడం ఎంత గొప్ప విషయమని అదే విధంగా అతనికి రాష్ట్రంలో ఎన్నో అవార్డులు కీర్తి పరిష్కారం మరి ఎన్నో మరి ఎన్నో రాష్ట్ర వాళ్ళు పొందడం జరిగింది కావున అతని కలలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన గుర్తింపు ఇచ్చి కలలను ప్రోత్సహించాలని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల గ్రామ శాఖ అధ్యక్షుడు మెండు మణికుమార్ రెడ్డి, భీమ గాని, శివపాల్గొన్నారు గౌడ్, గుళ్లపల్లి వెంకటేష్ గౌడ్, మెండు ప్రవీణ్ రెడ్డి, గుల్లపల్లి రాజు గౌడ్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఎలిమినేటి

**వలిగొండ, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని మునగాల తుర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎలిమినేటి సత్యనారాయణ సోమవారం గ్రామంలోని ప్రజలను కలిసి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్తె రెడ్డి సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామంలోని సిసి రోడ్లు గాని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కానీ గ్రామంలోని ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని గ్రామని అభివృద్ధి చేయడమే నా కర్తవ్యం అని అన్నారు తుర్కపల్లి ఓటర్లు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి పల్సం సతీష్ నరేందర్ రెడ్డి బుర్ర రాములు వార్డు మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తాటిపాముల, తొండ, వెలిశాల, బండ్లపల్లి, గుండెపురి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను సూర్యాపేట రెవిన్యూ డివిజన్ అధికారి వేణుమాధవ్రావు సోమవారం తహసీల్దార్ హరిప్రసాద్ తో కలసి సందర్శించారు వీరితో సీఐ నాగేశ్వర్రావు, ఎస్సై వెంకటరెడ్డి, ఎంఈఓ శాంతయ్య,గిరదావర్ లు జార్జి రెడ్డి, సుజిత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు జీపీవో లు వున్నారు పోలింగ్ కేంద్రాలలో సిబ్బందికీ అన్ని సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు.

## గట్టుప్పల్ ను చాలా అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది



**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** కొత్త మండల కేంద్రంగా ఏర్పడిన గట్టుప్పల్ ను చాలా అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు.సోమవారం గట్టుప్పల్ లో ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు ,వార్డ్ నెంబర్లు,ముఖ్య నాయకులకు పలు సూచనలు చేశారు. మండలంలోని ముఖ్య నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ సమిష్టిగా కష్టపడి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు,వార్డ్ మెంబర్లను గెలిపించుకుని గ్రామాభివృద్ధి కి తోడ్పడాలని కోరారు.సర్పంచులను గెలిపించాల్సిన బాధ్యత మీది,అభివృద్ధి చేయాల్సిన బాధ్యత నాదని చెప్పారు.మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకొని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ముందున్న ఏకైక లక్ష్యం అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు నామని జగనాదం, చెరిపెల్లి ఆంజనేయులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక అవకాశంతో ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

మునుగోడు,మేజర్ న్యూస్: ఒక అవకాశంతో ఇస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాననీ ఏలగలగూడెం గ్రామం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేకల లలితమ్మ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.సోమవారం ఎలగలగూడెం గ్రామంలో తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తన గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.గ్రామంలోని వివిధ కాలనీలలో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ ఓటర్లను కలిసి ఆశీర్వాదాలు కోరారు. గ్రామాభివృద్ధి నా లక్ష్యం అన్నారు. శుభ్రమైన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని పని చేస్తానన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ ప్రచారం లో ఆమెతో తనయుడు తాజా మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు సురిగి రవి,సురిగి వెంకన్న, బక్క భాస్కర్, సురిగి లింగస్వామి ,కొమ్ము లింగ స్వామి,ధాం నాగరాజు,ధాం మహేష్,ధాం అంజయ్య,డొంకల పరమేశ్, డొంకల లింగస్వామి, డొంకల భాస్కర్, తీర్పాటి శ్రీశైలం పాల్గొన్నారు.

## మేఘన్న మేమంతా నీ వెంటే..!



**మునుగోడు,మేజర్ న్యూస్:**స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో మండలంలోని కొంపల్లి గ్రామంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వెదిరే మేఘారెడ్డి ప్యానెల్ సర్పంచ్ వార్డు సభ్యులకు గ్రామస్తులు నీరాజనాలు పలుకుతున్నారు.సోమవారం కొంపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి జీడిమడ్ల నిర్మల దశరథ కు మద్దతుగా తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన సర్పంచ్ అభ్యర్థి జీడిమడ్ల నిర్మల దశరథ గుర్తు కత్తెర గుర్తు వార్డు సభ్యులకు వచ్చిన గుర్తులను ఓటర్లకు చూపిస్తూ అభ్యర్థించారు.సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు వచ్చిన గుర్తులపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రచారంలో పాల్గొన్న యువత, మహిళలు, వృద్ధులు మేఘన్న మేమంతా నీ వెంటే అంటూ గ్రామం నీతోనే ముందుకు సాగుతుందనీ అంటూ నినాదాలతో ఊరంతా మార్మోగించారు.ఈ సందర్భంగా వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి మాట్లాడుతూ ఎప్పటి నుంచో గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాననీ హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధే నా లక్ష్యం అని. తాగునీరు, రోడ్లు, స్ట్రీట్ లైట్లతో పాటు పేదల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానన్నారు.మీ ఒక్క ఓటు గ్రామ భవిష్యత్తు మార్చగలదని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన ప్యానెల్ సర్పంచ్ అభ్యర్థి,వార్డు అభ్యర్థులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం అందజేత



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన చందపాక లింగస్వామి కుమారుడు చందపాక హర్షవర్ధన్ ఇటీవల ఆటో బోల్తా పడి మృతి చెందాడు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పొలగోని సైదులు గౌడ్ సోమవారం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కేజీల బియ్యం ఇంట్లోకి సరిపడా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మృతిని కుటుంబ సభ్యులు మానవత్వంతో బియ్యం,ఇంటి సామాగ్రిని అందజేసిన పోలగోని సైదులు గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు గ్రామస్తులు ఉన్నారు.